ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
16
శుక్రవారం 23 ఫిబ్రవరి 2018
ఆంధ్రజ్యోతి Fri, 23 February 2018
epaper.andhrajyothy.com//c/26499839



సమావేశంలో మాట్లాడుతున్న జేఎన్టీయూకే వీసీ ఎస్ఎస్ కుమార్

# పరీక్షలలో పారదర్శకతకు 'జంబ్లింగ్'

## జేఎన్టీయూకే వీసీ వీఎస్ఎస్ కుమార్

**జేఎన్టీయూకే, ఫిబ్రవరి 22:** పరీక్షలలో పారదర్శకత పాటించేందుకు జంబ్లింగ్ విధానాన్ని ప్రవేశపెట్టామని జేఎన్టీయూకే వీసీ ప్రొఫెసర్ వీఎస్ఎస్ కుమార్ తెలిపారు. వర్శిటీలోని సమావేశ హాల్లో గురువారం నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో ఉపకులపతి మాట్లాడుతూ జేఎన్టీయూకేలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అధ్యాపకుల కొరతను అధిగమించేందుకు మ్యాసీవ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సులను అనుబంధ కళాశాలల్లో విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈనెల 17న గుంటూరు జిల్లా కోటప్పకొండ సమీపంలో జేఎన్టీయూకే నరసారావుపేట కళాశాల నూతన భవనాలకు శంకుస్థాపన చేసామన్నారు. నూతనంగా అగ్రికల్చర్ ఇంజనీరింగ్, టెక్స్‌టైల్ ఇంజనీరింగ్ కోర్సులను ప్రవేశ పెట్టబోతున్నామని తెలిపారు. ఎంసెట్‌ను మూడుసార్లు నిర్వహించామని ఈ ఏడాది ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తున్నామన్నారు. ప్రయోగశాలల్లో సీసీకెమేరాలు ఏర్పాటు చేస్తున్నామని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు పెంచామని తెలిపారు. ఐఐఎండీపీ విద్యార్థులు దేశంలోని ఏ పోటీ పరీక్షకైనా అర్హులవుతారన్నారు. సమావేశంలో రెక్టార్ పూర్ణానందం, రిజిస్ట్రార్ సుబ్బారావు, ఓఎస్‌డీ కేవీరమణ, డైరెక్టర్లు వి.రవీంద్ర, ప్రొఫెసర్ సాయిబాబు, ప్రొఫెసర్ సీహెచ్ సత్యనారాయణ పాల్గొన్నారు.